ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

ప్రాంతీయ వార్తలు

తేదీ: 23.03.2024 సమయం: 13.10 గంటలు

ముఖ్యాంశాలు

1. ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత కస్టడీ ఈ రోజుతో ముగియడంతో ఈడీ అధికారులు ఆమెను కోర్టులో హాజరుపరిచారు.
2. భారతీయ జనతా పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ న్యూఢిల్లీలో ఈరోజు సమావేశం కానుంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో జరిగే సమావేశంలో ఈ కమిటీ లోక్ సభ ఎన్నికలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించే అవకాశం ఉంది.
3. కేంద్రంలో మరోసారి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ లోక్ సభ నియోజకవర్గం అభ్యర్థి డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు.
4. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువుల్లో నిర్మాణ రంగ వ్యర్థాలు డంప్ చేస్తోన్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ లేక్స్ విభాగం అధికారులను ఆదేశించారు.

……………………………………………………………

**కవిత-నోదాలు**

ఢిల్లీ మద్యం కుంభకోణం కేసులో అరెస్టయిన బీఆర్ఎస్ నాయకురాలు, ఎమ్మెల్సీ కవిత ఈడీ కస్టడీ గడువు ఈ రోజుతో ముగియనుంది.దీంతో, ఈడీ అధికారులు కవితను ఢిల్లీలోని రౌస్ అవెన్యూ కోర్టులో హాజరుపరిచారు. మరో ఐదు రోజులు కస్టడికీ ఇవ్వాలని కోరారు. మరోవైపు ఈడీ అధికారులు తనను అక్రమంగా అరెస్టు చేశారని కవిత అన్నారు. తనపై పెట్టిన కేసులపై న్యాయ పోరాటం చేస్తానని తెలిపారు. ఇక హైదరాబాద్ లోని కవిత బంధువుల

నివాసాల్లో ఈడీ అధికారులు ఈ ఉదయం సోదాలు నిర్వహించారు. కవిత భర్త బంధువుల నివాసాల్లో సోదాలు చేశారు.

**హైదరాబాద్-కమిషనర్**

గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని చెరువుల్లో నిర్మాణ రంగ వ్యర్థాలు డంప్ చేస్తోన్న వారిపై పోలీసులకు ఫిర్యాదు చేసి ఎఫ్ఐఆర్ నమోదయ్యేలా చర్యలు తీసుకోవాలని జీహెచ్ఎంసీ కమిషనర్ రోనాల్డ్ రోస్ లేక్స్ విభాగం అధికారులను ఆదేశించారు. ఎఫ్‌టీఎల్, బఫర్ జోన్ సరిహద్దులకు సంబంధించిన మ్యాపులను సంబంధిత చెరువు వద్ద ప్రదర్శించాలన్నారు. బుద్ధభవన్‌లోని ఈవీడీఎం చెరువుల విభాగం అధికారులతో కమిషనర్ సమీక్షా సమావేశం నిర్వహించారు. చెరువులు ఆక్రమణకు గురికాకుండా క్షేత్రస్థాయిలో పర్యవేక్షించాలన్నారు. ఎఫ్ఎటీఎల్, బఫర్‌జోన్‌లో అక్రమంగా నిర్మాణాలు చేపడితే వెంటనే నోటీసులు జారీ చేసి చర్యలు తీసుకోవాలని సూచించారు.

**BJP-CEC:**

భారతీయ జనతా పార్టీ కేంద్ర ఎన్నికల కమిటీ న్యూఢిల్లీలో ఈరోజు సమావేశం కానుంది. పార్టీ కేంద్ర కార్యాలయంలో సమావేశం ఈ కమిటీ లోక్ సభ ఎన్నికలకు అభ్యర్థుల పేర్లను ప్రకటించే అవకాశం ఉంది. ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బిజెపి జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా హోం మంత్రి అమిత్ షా ఈ సమావేశానికి హాజరవుతారు కమిటీ సభ్యులతో పాటు రాష్ట్రాలకు చెందిన కార్యవర్గ సభ్యులు కూడా **హాజరుకానున్నారు**.

**నిర్మల్-బీఆర్ఎస్**

నిర్మల్ జిల్లా గ్రంథాలయ ఛైర్మన్ ఏర్రవోతు రాజేందర్, నిర్మల్ ఎంపీపీ రామేశ్వర్ రెడ్డి, నిర్మల్ పట్టణ కౌన్సిలర్లు వేణు, రఘు తారక్, పోశెట్టీ బీ ఆర్ ఎస్ పార్టీ సభ్యత్వానికి రాజీనామా

చేశారు. వీరు త్వరలో డీసీసీ అధ్యక్షుడు శ్రీహరి రావ్ ఆధ్వర్యం లో కాంగ్రెస్ పార్టీ లో చేరే అవకాశం ఉంది.

(PTC Nirmal)

**నిర్మల్-ఎస్పీ**

నిర్మల్ జిల్లాలో మొబైల్ ఫోన్స్ పోగొట్టుకున్నా, దొంగతానికి గురైనా బాధితులు వెంటనే పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేయాలని జిల్లా ఎస్పీ జానకి షర్మిల సూచించారు. నిర్మల్ జిల్లా వ్యాప్తంగా పోగొట్టుకున్న మొబైల్స్ ను CEIR website ద్వారా రికవరి చేసిన సెల్ ఫోన్లను ఎస్పీ బాధితులకు అందజేశారు.

పిటిసి, నిర్మల్

**సిరిసిల్ల-పవర్ లూమ్**

పవర్ లూమ్ వస్త్రపరిశ్రమలో సంక్షోభం నెలకొన్న నేపథ్యంలోరాజన్న సిరిసిల్ల జిల్లా సిరిసిల్ల నేత కార్మికులకు టెక్స్ టైల్స్ పార్క్ లో ఉపాధి కల్పిస్తున్నట్లు, రాజన్న సిరిసిల్ల జిల్లా జౌళిశాఖ ఏడీ మిట్టకోల సాగర్ తెలిపారు. రాష్ట్ర జౌళిశాఖ డైరెక్టర్ అలుగు వర్షిణి ఇటీవల జిల్లాను సందర్శించిన సందర్భంగా టెక్స్ టైల్స్ పార్క్ లో సిరిసిల్ల నేత కార్మికులకు ఉపాధి కల్పించాలని, కార్మికుల రవాణాకు బస్సు సౌకర్యం కల్పించాలని సూచించారు. ప్రభుత్వం రాజీవ్ విద్యామిషన్ (ఆర్వీఎం)లో భాగంగా స్కూల్ యూనిఫామ్స్ వస్త్రోత్పత్తి ఆర్డర్లు టెక్స్ టైల్స్ పార్క్ లోని యూనిట్లకు ఇచ్చినట్టు తెలిపారు. ర్యాపియర్ లూమ్స్ నడిపేందుకు ఆసక్తి ఉన్న కార్మికులు టెక్స్ టైల్ పార్క్ లోని అడ్మినిస్ట్రేషన్ భవన్ లో సంప్రదించాలని ఏడీ సాగర్ తెలిపారు.

(పీటీసీ, సిరిసిల్ల)

సిరిసిల్ల **-డీఎంహెచ్ఓ**

రాజన్న సిరిసిల్ల జిల్లా కీటక జనిత వ్యాధులపై వైద్యాధికారులు, సిబ్బంది, ఆరోగ్య కార్యకర్తలు అప్రమత్తంగా ఉండాలని, డీఎంహెచ్ వో సుమన్ మోహన్ రావు ఆదేశించారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో పీహెచ్ సీ లు, ఆరోగ్య కార్యకర్తల అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడుతూ మలేరియా, డెంగీ, చికున్ గున్యా, ఫైలేరియా తదితర వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో జాగ్రత్తగా ఉండాలన్నారు. వ్యాధుల నివారణ పై ఆరోగ్య కార్యకర్తలకు అవగాహన కల్పించారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**కామారెడ్డి-కలెక్టర్**

ఏప్రిల్ 1 నాటికి 18 ఏళ్ళు నిండిన యువతను నూతన ఓటరుగా నమోదుతో పాటు ఓటింగ్ శాతం మరింత పెంచేలా స్వీప్ కార్యక్రమాలు విస్తృతంగా నిర్వహించాలని, కామారెడ్డి జిల్లా కలెక్టర్ జితేష్ వి పాటిల్ అన్నారు. జిల్లా కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన స్వీప్ కోర్ కమిటీ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో మరో మూడు శాతం మేర 18-19 సంవత్సరాలలోపు యువతను ఓటరుగా నమోదు చేయడానికి అవకాశం ముందని, ఆ దిశగా యువతను ప్రోత్సహించి ఓటర్లుగా నమోదు చేసుకునేలా చూడాలన్నారు. ఓటింగ్ శాతం పెంచేలా చూడాలన్నారు. ప్రతి ఓటరుకు తమ ఓటు ఏ పోలింగ్ బూత్ లో ఉన్నదో అవవగాహన కలిగించేఉందుకు ఈనెల 26 న శాసనసభ సెగ్మెంట్ లో 5 కె రన్ , 28 న గోడలపై ఓటు ప్రాముఖ్యత పై ఫోటోలు, నినాదాల పెయింటింగ్ లు వేయించనున్నామని కలెక్టర్ తెలిపారు.

(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**జల సంరక్షణ-కామారెడ్డి**

జల సంరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని, కామారెడ్డి జిల్లా భూగర్భజల శాఖ అధికారి సతీష్ యాదవ్ పేర్కొన్నారు. కామారెడ్డి జిల్లా లింగంపేట మండలం పోతాయిపల్లిలో ఉపాధి

హామీ కూలీలకు క్షేత్రస్థాయిలో అవగాహన కల్పించారు. భూగర్భ జలాల నిర్వహణ, నియంత్రణ, స్థిరమైన అభివృద్ధిపై అవగాహన సదస్సు నేషనల్ హైడ్రాలజీ ప్రాజెక్టు క్రింద నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా భూగర్భ జిల్లా శాఖ అధికారి సతీష్ యాదవ్ మాట్లాడుతూ వర్షపు నీరు వృధాగా పోకుండా గ్రామాల్లో ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని సూచించారు. ఇంకుడు గుంతలలోకి వర్షపు నీటిని మళ్ళించాలని సూచించారు.
(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**జగిత్యాల- అదనపు ఎస్పీ**

జగిత్యాల జిల్లాకు అక్రమంగా డబ్బు, మద్యం, ఇతర వస్తువులు రాకుండా పకడ్బందీగా చెక్ పోస్టు ల నిర్వహణ చేపట్టాలని జగిత్యాల జిల్లా అదనపు ఎస్పీ వినోద్ కుమార్ పోలీసు యంత్రాంగానికి సూచించారు. జగిత్యాల జిల్లాలోని కొడిమ్యాల, ధర్మపురి పోలీస్ స్టేషన్ల పరిధిలోని దొంగలమర్రి, రాయపట్నం వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను అదనపు ఎస్పీ ఆకస్మికంగా తనిఖీ చేశారు. అంతర్ జిల్లా సరిహద్దుల్లోని చెక్ పోస్టుల్లో 24 గంటలు పాటు వాహన తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహనాలను క్షుణ్ణంగా తనిఖీలు చేయాలని సిబ్బందికి సూచించారు.
(పీటీసీ, జగిత్యాల)

**నల్లగొండ-నల్లమల**

వేసవిలో నల్లమల అటవీ ప్రాంతంలో వన్యప్రాణుల సంరక్షణకు అటవీ శాఖ ఆధ్వర్యంలో చర్యలు చేపడుతున్నామని నల్లగొండ జిల్లా ఎఫ్‌డీఓ సర్వేశ్వర్ తెలిపారు. జిల్లాలోని దేవరకొండ డివిజన్ లోని చిత్రియాల, కంబాలపల్లి, పాత కంబాలపల్లి, పెద్దమూల ప్రాంతాల్లోని నల్లమల అటవీ ప్రాంతమున్న అటవీ ప్రాంతాన్ని పరిశీలించి బీట్ ఆఫీసర్లకు పలు సూచనలు చేశారు. వేసవిలో వన్య ప్రాణుల దాహార్తి తీర్చేందుకు సాసర్ పిట్స్ లో నీటిని నింపడంతో పాటు

అవసరమైన ప్రాంతాల్లో బోర్లు వేయించాలని సూచించారు. ఆకురాలే కాలం కావడం వల్ల అటవీ ప్రాంతాల్లో నిఘా ఏర్పాటు చేసి అడవి జంతువుల సంచారాన్ని గుర్తించి ఆ దిశగా తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు.
(పిటిసి, నల్లగొండ జిల్లా)

**సిద్దిపేట-5కె రన్**

స్వీప్ ప్రచార కార్యక్రమంలో భాగంగా సిద్దిపేట జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు ఉదయం ఏర్పాటుచేసిన 5కే పరుగు పందెంను జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి జెండా ఊపి ప్రారంభించారు. సార్వత్రిక ఎన్నికల్లో యువత పెద్ద ఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు నమోదు చేసుకొని, ఓటు హక్కు వినియోగించుకోవాలని విద్యార్థులకు సూచించారు.
(పీటీసీ, సిద్దిపేట)

**డీకే అరుణ-ప్రచారం**

కేంద్రంలో మరోసారి నరేంద్ర మోదీ నేతృత్వంలోని బీజేపీ ప్రభుత్వం ఏర్పడుతుందని ఆ పార్టీ జాతీయ ఉపాధ్యక్షురాలు మహబూబ్ నగర్ లోక్ సభ నియోజకవర్గం అభ్యర్థి డీకే అరుణ ధీమా వ్యక్తం చేశారు. ఈరోజు ఉదయం మహబూబ్ నగర్ జిల్లా కేంద్రంలోని ఎంవీఎస్ కాలేజ్ మైదానంలో డీకే అరుణ ఎన్నికల ప్రచారం నిర్వహించారు..ఈ సందర్భంగా కేంద్ర ప్రభుత్వం చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ కరపత్రాలను పంపిణీ చేశారు అన్ని రంగాల్లో వెనుకబడిన పాలమూరు జిల్లాను అభివృద్ధి పరచాలంటే నరేంద్ర మోదీని బలపరచాలని ఆమె విజ్ఞప్తి చేశారు.
(స్ట్రింగర్, మహబూబ్ నగర్)

**ఖమ్మం-కలెక్టర్**

లోక్ సభ ఎన్నికల ప్రక్రియలో ఎన్నికల సంఘం నియమ నిబంధనలను కచ్చితంగా పాటించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ వీ.పీ.గౌతమ్ సూచించారు. ఏఆర్ ఓలు, కలెక్టరేట్ సూపరింటెండెంట్లతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. నామినేషన్ల స్వీకరణ సందర్భంగా పత్రాల పరిశీలన, ఇతర అంశాలపై అవగాహన కలిగి ఉండాలన్నారు. అలాగే, నామినేషన్ల స్క్రూటినీ సమయం లోనూ అన్ని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. ఏఆర్ఓ లు తమ పరిధిలోని వందశాతం పోలింగ్ కేంద్రాలను పరిశీలించి వసతుల కల్పనపై దృష్టి సారించాలని చెప్పారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యాన ఏర్పాటుచేసిన చెక్ పోస్టుల వద్ద 24గంటల పాటు పటిష్ట నిఘా ఏర్పాటు చేయాలని ఆదేశించారు.

(PTC, khammam)

**పెద్దపల్లి -ఇఫ్తార్**

మన జీవితాలను మానవతా విలువలతో గడపాలనేదే సర్వ మతాలు బోధించే అంశమని, సాటి మనిషిని ప్రేమిస్తూ పేదవాడికి చేయూతనిస్తూ జీవనం సాగించాలనీ పెద్దపల్లి జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. నిన్న రాత్రి తెలంగాణ స్టేట్ మైనారిటీస్ ఎంప్లాయిస్ సర్వీసెస్ అసోసియేషన్ పెద్దపల్లి జిల్లా ఆధ్వర్యంలో జిల్లా కలెక్టరేట్ లోని కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, అదనపు కలెక్టర్ జే.అరుణశ్రీ పాల్గొన్నారు.

(పీటీసీ, పెద్దపల్లి)

**వరంగల్-బియ్యం**

వరంగల్ జిల్లాలో 2022- 2023 సీజన్ వర్షాకాలంలో FCI, CSC కి బియ్యం పంపించని మిల్లర్లపై జిల్లా అధికారులు కేసులు నమోదు చేస్తున్నారని . తెలంగాణ రాష్ట్ర పౌరసరఫరాల

సంస్థ వరంగల్ జిల్లా మేనేజర్ సంధ్యారాణి ఒక ప్రకటన విడుదల చేశారు. జిల్లా అదనపు కలెక్టర్ ఆదేశాల మేరకు నాలుగు రైస్ మిల్లుల యాజమాన్యాలు FCI, CSC కి పంపించాల్సిన బియ్యాన్ని పంపించలేదని పేర్కొన్నారు. సంగం మండలం, పల్లారి గూడ మహాలక్ష్మి బిన్నీ రైస్ మిల్, గొర్రెకుంట జయ ఇండస్ట్రీస్, చెన్నారావుపేట లక్ష్మీ గణపతి రైస్ మిల్, నర్సంపేట శ్రీ వీరభద్ర మోడ్రన్ రైస్ మిల్ లపై ఎఫ్ఐఆర్లు నమోదు చేస్తున్నట్టు తెలిపారు.
(పీటీసీ, వరంగల్)

**కామారెడ్డి-అల్ప్రాజోలం**

కామారెడ్డి జిల్లా మండలంలోని పద్మాజీవాడి శివారులో 5 లక్షల రూపాయలు విలువ చేసే మత్తు పదార్థం అల్ప్రాజోలం ను స్వాదీనం చేసుకొని, నలుగురిని అరెస్టు చేసినట్లు సీఐ సంతోష్ కుమార్ తెలిపారు. వీరు రాజస్థాన్ నుంచి అల్ట్రాజోలం జిల్లాకు సరఫరా చేస్తున్నారని పోలీసులు తెలిపారు. రెండు కార్లు, రెండు ద్విచక్ర వాహనాలు, ఐదు సెల్ ఫోన్లను స్వాధీనం చేసుకొని, నిందితులను రిమాండ్ కు పంపినట్లు సీఐ తెలిపారు.
(పిటిసి, రాజన్న సిరిసిల్ల జిల్లా)

**ఆదిలాబాద్-ఓటర్లు**

నూతన ఓటర్లుగా నమోదుకు వచ్చేనెల ఏప్రిల్ 14వ తేదీ వరకు ఓటరు నమోదుకు అవకాశం ఉన్నందున ఆదిలాబాద్ జిల్లాలోని 18 సంవత్సరాలు నిండిన యువతీ యువకులు ఓటరుగా నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. మే 13వ తేదీన జరగబోయే పార్లమెంట్ ఎన్నికలలో ప్రతి ఒక్కరూ భాద్యతగా, ఓటు వేయాలని, పోలింగ్ శాతన్ని పెంచాలని అన్నారు
(పీటీసీ, ఆదిలాబాద్)